ఆదివారం 30 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





మహిళలకు చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు తదితరులు

డ్వాక్రా మహిళలు

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

రూ.80.35 కోట్ల చెక్కు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం శింగరాయకొండ కాకతీయ కన్వెన్షన్ హాల్లో డీఆర్డీఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణమేళా, యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు లతో కలిసి పాల్గొన్నారు. కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు, శింగరాయకొండ, పొన్నలూరు మండలాలకు చెందిన స్వయం సహాయక మహిళలకు రూ.80.35 కోట్ల మెగా చెక్కును మంత్రి అందజేశారు. టంగుటూరు, శింగరాయకొండ మండలాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.25 కోట్ల మేర యూనిట్ల శాంక్షన్ లెటర్స్‌ను అందజేశారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రారంభించారని చెప్పారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి అన్నిరకాల చర్యలు తీసుకున్నారన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ 2లో

పొంచి ఉన్న 'దిత్వా' ముప్పు

- నేడు, రేపు భారీ వర్షాలు
- జిల్లాను వీడని తుఫాన్లు
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరిక
- ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాను తుపాన్ల ముప్పు వీడటం లేదు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాన్‌తో ప్రకాశం జిల్లాకు ముంపు పొంచి ఉంది. తుపాన్ కారణంగా ఆది, సోమవారాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. తుపాన్ సమయంలో గంటకు 50 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుపాన్ హెచ్చరికల నేపథ్యం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి తుపాన్ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

జిల్లాను మొంథా తుపాన్ కారణంగా కురిసిన వర్షాలు ముంచెత్తగా ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. మొంథా తుపాన్ కారణంగా ఒంగోలు నగరం చిగురుటాకులా వణికిపోయింది. సుమారు 56 కాలనీలలో వర్షపు నీరు చుట్టిముట్టింది. సుమారు 7 వేల మంది నగర ప్రజలు పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు. జిల్లాలో మొంథా తుపాన్ కారణంగా 11 వేల హెక్టార్లకు పైగా వివిధ పంటలు నీట మునిగాయి. మొంథా తుపాన్ నుంచి తేరుకున్న రైతాంగం పది రోజులుగా రబీ సీజన్ పనులలో నిమగ్నమయ్యాయి. సుమారు 28,605 ఎకరాలలో వివిధ పంటలను సాగు చేశారు. దిత్వా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని రైతన్నలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఈ తుపాను ఆదివారం తెల్లవారుజామున తీవ్ర వాయుగుండంగా తమిళనాడు పుదుచ్చేరి దక్షిణ కోస్తా తీరానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దిత్వా తుపాన్ కారణంగా ప్రకాశం, నెల్లూరు కడప, అన్నమయ్య జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మత్స్యకారులు ఎవరూ మంగళవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ కోరారు. ఎవరైనా సముద్రంలోకి వేటకు వెళితే వారిని వెనక్కి రప్పించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

అధికార యంత్రాంతం అప్రమత్తం

దిత్వా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమతమై తుపాన్ ప్రభావం అవకాశం ఉండే విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లాల కలెక్టర్లకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రకాశం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో శనివారం కలెక్టర్ పి.రాజాబాబు వ్యవసాయ, రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన సూచనలు చేశారు. రబీ పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులను అప్రమత్తం చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండి విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆయా మండలాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

పాఠశాల బస్సుల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం

ఎపి రవాణా శాఖ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై అకస్మిక తనిఖీలను శనివారం చేపట్టింది. అందులో భాగంగా మార్కాపురం ప్రాంతంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎ మాధవరావు స్కూల్ బస్సుల స్పెసల్ డ్రైవ్ చేపట్టారు. పట్టణ శివారులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్‌లో 38 బస్సుల ఫిట్‌నెస్ పరిశీలించారు. ఇందులో రెండు బస్సులకు ఎఫ్‌డిఎస్‌-ఎస్ సక్రమంగా లేని కారణంగా యాజమాన్యానికి నోటీస్‌లు ఇచ్చినట్లు ఎంవిఐ మాధవరావు తెలిపారు. పది రోజుల్లోగా ఆ రెండు బస్సులకు పత్రాలు సక్రమంగా సరిచేయించుకోని పక్షంలో సీజ్ చేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు.

అనంతరం బస్సులో ఉండాల్సిన అవసరాలను గుర్తు చేస్తూ డ్రైవర్‌లకు అవగాహన కల్పించారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండాలన్నారు. ఎమర్జెన్సీ డోర్ వద్ద సీట్లు తొలగించాలన్నారు. ప్రతి సీటు దగ్గర ఇనుప సుత్తి ఉంచాలన్నారు. ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా ఉంచాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ తప్పనిసరి అన్నారు. వెహికల్ ఇంజిన్‌కి తప్పనిసరిగా ఎఫ్‌డిఎస్‌-ఎస్ బగించాలన్నారు. పై విధంగా నిబంధనలు పాటించకపోతే కేసులు, జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాల బస్సుల తనిఖీలో ఎంవిఐ మాధవరావు

డ్వాక్రా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం, మత్స్యకార భరోసా అర్హులందరికీ అందజేస్తామన్నారు. కొండపి నియోజక వర్గంలో రూ.105 కోట్ల రుణాలు అందించామన్నారు. రూ.45 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అన్ని మండలాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించడానికి పాలేరుకు వెలుగొండ ప్రాజెక్ట్ కాలువ అనుసంధానం చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల వద్ద రూ.10 వేల కోట్ల పొదుపు నగదు ఉందన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చినా పొదుపు సంఘాల మహిళలు ధైర్యంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మారి టైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ, ఒంగోలు ఆర్‌డివో లక్ష్మీప్రసన్న, కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, తహశీల్దార్ రాజేష్, ఎంపీడీవో జయమణి, ఏపీఎంలు ఎం భాగ్యలక్ష్మి, సుబ్బారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాచర్ల మండల నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-రాచర్ల

గిద్దలూరు టౌన్ యూటీఎఫ్ కార్యాలయంలో రాచర్ల మండల యూటీఎఫ్ సర్వసభ్య సమావేశం సాయన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ వ్యవస్థ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డిలను స్మరించుకున్నారు. ముందు చూపుతో రామిరెడ్డి ఏర్పాటు చేసిన కుటుంబ సంక్షేమ పథకం అనేకమంది ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నదని అన్నారు. యుటిఎఫ్ సభ్యులు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఐవి రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో రాచర్ల మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్క రఘురామ్, ప్రధాన కార్యదర్శిగా పాలుగుల్ల రంగారెడ్డి, గౌరవాధ్యక్షులుగా సిహెచ్ కాశయ్య, సహాధ్యక్షులుగా బి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షురాలుగా ఎస్ సుజాత, కోశాధికారిగా వై మురళి శ్రీధర్‌రెడ్డి, కుటుంబ సంక్షేమ కార్యదర్శిగా ఇ శివరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రఘురామ్, రంగారెడ్డి

పంట నష్టపరిహారంగా ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం, వెల్లుపల్లె గ్రామానికి చెందిన కొర్రా రామయ్య అనే రైతు తాను సాగు చేస్తున్న బొప్పాయి పంటకు తెగులు సోకి పంట పూర్తిగా దెబ్బతినిపోయింది. రైతు బొప్పాయి పంట సాగు చేసిన భూమి అసైన్మెంట్ కావటంతో ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారం వర్తించకపోవటంతో, రైతు పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం శనివారం రైతు కొర్రా రామయ్యకు తన సొంత డబ్బులు రూ.20,000 అందజేసి రైతుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే అందించిన సహాయం రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బద్రి గోపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కంకర వెంకటరెడ్డి, దొంతరి రామయ్య, అల్లం రంగస్వామి, ఎస్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం అందిస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

బస్సు ఢీకొని కారు బోల్తా

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కారు బస్సు ఢీకొన్న సంఘటన మండలంలోని చింతల, తుమ్మలబయలు ఘాట్ రోడ్‌లో జరిగింది. ఏలూరుకు చెందిన భక్తులు శ్రీశైలం నుంచి దోర్నాల వైపు వస్తుండగా దోర్నాల నుంచి శ్రీశైలం వైపు వెళుతున్న బస్సు ఢీకొంది. దీంతో కారు పల్టీలు కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఇరువైపులా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోల్తా పడిన కారు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 689/2023

అవిసినేని వెంకటచలపతి .. వాది

వర్సస్

దామిరెడ్డి రఘునాథ రెడ్డి .. ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

దామిరెడ్డి రఘునాథ రెడ్డి తండ్రి లేట్ రంగారెడ్డి,
కొంగలవీడు గ్రామం మరియు పోస్టు,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేదీ:03-12-2025 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 29-11-2025 ఇట్లు

పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : **9948897433**

మహారాజశ్రీ
మార్కాపురం అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్. 6/2025

షేక్ రెహనా సుల్తానా .... అప్పిలెంట్

వర్సెస్

షేక్ ఇస్మాయిల్ (డైడ్) ఇతరులు...... రెస్పాండెంట్లు

టు,

ఆర్-3. దూదేకుల ఖాశిం పీరన్,
తండ్రి: దిబ్బాసాహెబ్, ముస్లిం,
నివాసం: డోర్ నెం: 10-104-ఎ2,
చిన్న మసీదు వీధి, కంభం గ్రామం మరియు మండలం.

నీ పైన మరి కొంతమంది పైన అప్పిలెంట్ పై నెంబరు అప్పీలును దాఖలు చేసి ఉన్నది. ఈ అప్పీలు నందు కోర్టు వారి ద్వారా అప్పీలు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా అప్పీలు నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 22-12-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 22-12-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 396/2019

గుమ్మా రాములమ్మ మరియు ఇతరులు..... వాదులు

వర్సెస్

చెవుల క్రిష్ణయ్య (చనిపోయినందున)
వారసులు చెవులు అచ్చమ్మ మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు,

డి-9. మంత్రి ఆదెమ్మ,
భర్త: ప్రసాద్, హిందూ,
నివాసం: భూపతిపల్లె గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాదులు మీ పైన మరి కొంత మందిపైన దావాను దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 18-12-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 18-12-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం.

నోటీసు
(ఆర్డర్ 21 రూల్ 34 సి.పి.సి.)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 108/2025 in O.S. No. 413/2023
Eluri Lakshmi Sireesha.
Represented by her G.P.A. Holder
Eluri Eswar Reddy .... D.Hr./Plaintiff
Vs
Thirumalareddy Chenchu Lakshmamma .... J.Dr./Defendant

To :
Thirumalareddy Chenchu Lakshmamma,
Wife of Late Venkata Reddy,
aged about 73 years, Hindu, Housewife,
Resident of D.No.10-1058C,
Jagadeeswari Theatre Road,
Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు ఇ.పిలోని డిక్రీ మేరకు ఇ.పి. షెడ్యూలు ఆస్తిని గూర్చి డి.హెచ్.ఆర్. పేర నీవు 10-06-1982వ తేదీ స్వాధీన ఖరారు ప్రకారం రిజిష్టర్ విక్రయ దస్తావేజును వ్రాయించి ఇవ్వమని డి.హెచ్.ఆర్. నీపైన పై కోర్టులో పై నెంబరు ఇ.పి.ని దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణంగా ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 19-12-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు ఇ.పి.ని విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 19-12-2025

అరవపల్లి శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.

CHANGE OF SUR NAME AND NAME.

I **AVALA SRILAXMI** (Old name) W/o **Srinivasarao** resident of **D.No.1-4-8, Ward-3, Bapatla, near Ramalayam Temple, VTC:Bapatla, District: Bapatla, AP, Pin code;522101,** I have Changed my Name as **AVULA SRI LAKSHMI** (New Name) W/o **Sreenivasarao** Here after my name is known as **AVULA SRI LAKSHMI** (New Name) w/o **Sreenivasarao.**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No : 422/2025

కంచర్ల విజయ కుమార్ .... వాది

మరియు

భీమిశెట్టి నరేష్ బాబు ..... ప్రతివాది

నోటీసు

To

భీమిశెట్టి నరేష్‌బాబు,
తండ్రి రామ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంటు,
జిల్లా పరిషత్ హైస్కూలు, లింగంగుంట గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై ప్రామిశరి నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు మీకు నోటీసు పంపించియున్నారు. శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తే.30-01-2026 దికి వాయిదా వేసి ఉన్నారు. సదరు దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు తేది.30-01-2026 న ఉదయం గం.10-30 ని.లకు పై తెల్పిన కోర్టులో మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా పై దావాను విచారించి తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : ఒంగోలు,
తేది 27-11-2025 ఇట్లు

పాదర్తి ఆదిశేషు
పాదర్తి సత్య శ్రీలేఖ
ఏల్చూరి రాజశేఖర్
న్యాయవాదులు,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు,
సెల్: 98493 76225

మహారాజశ్రీ
మార్కాపురం అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 4/2020

ఇన్

ఓ.ఎస్. 94/2011

పిన్నిక మధుసూదనరావు............ డి.హెచ్.ఆర్

వర్సెస్

షేక్ గౌస్‌బాష మరియు ఇతరులు........ జె.డి.ఆర్స్

టు,

జెడిఆర్-3. షేక్ సాతియ,
తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
జెడిఆర్-4. షేక్ నజియా,
తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
జెడిఆర్-5. షేక్ సైర,
తండ్రి: లేట్ పీరుల్లా భక్షు
అందరి నివాసం: కేరాఫ్/ షేక్ మాబు ఫైనాన్స్ వ్యాపారం, మల్కిపురం ఖాదర్‌వలి దర్గా దగ్గర, యర్రమోతు లక్ష్మి శ్రీనివాస హాస్పటల్ వెనుక, లక్కిశెట్టి పాలెం, పొదిలి గ్రామం మరియు మండలం.

పై నెంబరు ఇ.పి. నందు కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు అండర్ ఆర్డర్ 21 రూల్ 66 నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 12-12-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 12-12-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
అడ్వకేట్, మార్కాపురం.

స్థల పరిశీలనలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి పట్టణ అభివృద్ధికి కృషి : ఉగ్ర

ప్రజాశక్తి - కనిగిరి:
కనిగిరి పట్టణంలోని బొడ్డుచావిడి సెంటర్‌లో రహదారి, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టేందుకు ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణ అభివద్ధికి ప్రత్యేక కషి చేస్తున్నట్లు తెలిపారు. బొడ్డుచావిడి సెంటర్ వద్ద రోడ్డు పనులు పూర్తయ్యేలా తక్షణ చర్యలు తీసుకుంటానన్నారు. పనుల నిర్వహణలో నాణ్యతాపరంగా ఎలాంటి రాజీపడకుండా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టిడిపి అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ అధ్యక్షులు అద్దంకి రంగబాబు, టిడిపి నాయకులు చీర్ల నాగార్జున యాదవ్, కొల్లూరి శ్రీనివాసులు, బాబు, రాచపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రచార జాతా సందర్భంగా మాట్లాడుతున్న నాయకులు

గ్రామాల్లో ప్రచార జాతా

ప్రజాశక్తి-పామూరు
మండల పరిధిలోని దూబగుంట్ల గ్రామంలో ట్రిపుల్ ఐటి కాలేజీని నిర్మించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యవర్గ సభ్యులు కాలే శంకర్ మాట్లాడుతూ దూబగుంట్ల గ్రామంలో చంద్రబాబు నాయుడు 2018 ఆగస్టు 7న ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పశ్చిమ ప్రాంతానికి ఏకైక కాలేజీ అని గుర్తు చేశారు. దూబగుంటలో ట్రిపుల్ ఐటి కాలేజీని నిర్మించాలని కోరుతూ డిశంబర్1న పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాల్లో అన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ప్రచార జాతాలో సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పిటిసి ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-చీమకుర్తి
చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు పోలీసుల చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వేమా శ్రీనివాసరావు కుమారుడు ఎల్లయ్య వివాహం ఈనెల 27న స్థానిక బూచేపల్లి కళ్యాణమండపంలో నిర్వహించారు. వివాహం అనంతరం ఇంటికి వెళ్లారు. ఇంటి ప్రధాన ద్వారం తెరుచుకోలేదు. రెండో ద్వారం తెరిచి ఉండటాన్ని చూసి లోనికి వెళ్లి పరిశీలించారు. బెడ్ రూమ్ లో బీరువా తెరిచి ఉంది. అందులో దాచిని రూ. 4,73000 విలువైన బంగారు ఆభరణాలు కనిపించలేదు. వివాహం అనంతరం తిరుమల దర్శనం ఉన్నందున అక్కడకు వెళ్లారు. అక్కడ స్వామి వారిని దర్శించుకొని శనివారం ఇంటికి వచ్చారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దాసరి ప్రసాదు తెలిపారు.

ఉపాధి పనులతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి-సిఎస్.పురం
ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామాల్లో అభివద్ధి పనులు చేపడుతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి కల్పించడంతోపాటు రైతులు తమ పంట పొలాల్లో పండ్ల తోటలో పెంపకం చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ క్యాక్రమంలో ఎపిఒ సుబ్బారావు, ఎంపిడిఒ ప్రతాపరెడ్డి, సర్పంచి శ్రీరాం పద్మావతి, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఉపసర్పంచి పాములపాటి నరసయ్య, మైనారిటీసెల్ మండల అధ్యక్షుడు మహబూబ్‌బాషా, దాసరి మల్లికార్జున, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు
విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ అధికారులు భాస్కర్, జయప్రకాష్ తెలిపారు. స్థానిక పేస్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, నియంత్రణపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అధిక వేగంలో వాహనాలు నడపరాదని తెలిపారు. తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పేస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకే. మూర్తి , ఏవో ఎం.రమణ బాబు, ట్రాన్స్‌ఫోర్‌ట కళాశాల ఇన్‌ఛార్జులు ఏకాంబరం రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు : మండల పరిధిలోని గుండ్లపల్లి (కారుమూడివారిపాలెం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మండవ వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సన్మానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయునిగా పాఠశాలకు మంచి సేవలు అందించారన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పాలిశెట్టి లలితమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లలితమ్మ-వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రావణ్ కుమార్, అన్వేష్, వీన్నిలా చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కనిగిరి
పామూరు మండలం నర్రమారెళ్ల పంచాయతీకి చెందిన 15 కుటుంబాలవారు శనివారం టిడిపిలో చేశారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-జరుగుమల్లి
టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షమే శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రజల నుంచి శనివారం వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలపై అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి స్వామి తెలిపారు.

కొత్త నిబంధనలతో రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి -సిఎస్‌పురం రూరల్
కెనరా బ్యాంకు అమలు చేస్తున్న నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారాయి. కెనరా బ్యాంకు లో క్రాప్ లోన్ తీసుకున్న రైతులు లోన్‌ను రెన్యువల్ చేసుకోవాలంటే ఇబ్బంది పడాల్సి వసుతంది. క్రాప్ లోన్ తీసుకున్న రైతులు లోన్‌ను రెన్యువల్ చేసుకోవాలంటే తీసుకున్న రుణం మొత్తం మరియు వడ్డీ చెల్లించి నిబంధనలు పెట్టారు. గతంలో వడ్డీ మాత్రమే కట్టి లోన్ రెన్యువల్ చేసుకునే వాళ్ళమని, ఇప్పుడు అసలు, వడ్డీ కూడా కట్టాల్సి రావడంతో ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. వడ్డీ మాత్రమే చెల్లించి లోన్ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సిఎస్‌పురం కెనరా బ్యాంకు పరిధిలోని రైతులు వేడుకుంటున్నారు. అంబవరంలోని కెనరా బ్యాంక్ పరిధిలోని రైతులు మరొక రకమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి మీ సేవ కేంద్రాలలో 1బి మాత్రమే వస్తుంది. అడంగల్ రావడం లేదు. ఫ్రీ హోల్డ్ భూములపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. తెల్ల పేపర్ పై అడంగల్ ప్రింట్ తీసుకొని తహసిల్దారు వద్ద సంతకం చేయించుకు వస్తే లోన్ రెన్యువల్ చేస్తానంటూ ఆ బ్రంచి మేనేజర్ చెబుతున్నారు. తెల్ల పేపర్ పై ప్రింట్ తీసిన అడంగల్ పై సంతకం చేయడానికి తహసిల్దారు నిరాకరిస్తున్నారు. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ విషయంపై సిఎస్‌పురం కెనరా బ్యాంక్ మేనేజర్ నిర్మల సతీష్‌నువివరణ కోరగా ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా నే తాము నడుచుకుంటున్నట్లు తెలిపారు.

కూరగాయల సాగు చేపట్టాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం
కూరగాయలు, పూల తోటల పెంపకంలో విద్యార్థులు ప్రత్యేక దష్టి సాధించాలని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి తెలిపారు. వ్యవసాయ కళాశాల ఆవరణలో విద్యార్థులు సాగు చేసిన బంతిపూల ప్లాంటేషన్‌ను శనివారం పరిశీలించారు. కూరగాయల సాగు విధానంపై విద్యార్థులు అవలంబిస్తున్న పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఆవరణలో ఎంతో అందంగా బంతిపూల ప్లాంటేషన్ సాగు చేయడం పట్ల విద్యార్థులను ఆయన అభినందించారు.

గురుకుల పాఠశాలలో మంత్రి పరిశీలన

ప్రజాశక్తి - శింగరాయకొండ
అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను మంత్రి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలను నేరవేర్చాలన్నారు. ఈ క్యాక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, తహశీల్దారు ఎన్‌వి బి.రాజేష్, సిఐ సిహెచ్ హాజరత్తయ్య, ఎస్‌ఐ బి.మహేంద్ర పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో పరిశీలిస్తున్న మంత్రి స్వామి

భవన నిర్మాణాలు పరిశీలన
వసతి గృహం, చేపల మార్కెట్ భవనాల నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శింగరాయకొండ మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్‌సి సంక్షేమ వసతి గహం, చేపల మార్కెట్‌ను మార్కెట్ పరిశీలించారు. అనంతరం చేపలు విక్రయించుకొనే మత్స్యకారులతో మాట్లాడారు. మార్కెట్ ఆధునీకరణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ వద్ద మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడం పట్ల మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య సుదర్శి ప్రసాదరావు, ఎస్‌కె. సనావుల్లా కళ్ళగుంట నరసింహ, చవిడి బోయిన మురళి, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి
మండల పరిధిలోని గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ అందజేతకు ఆ గ్రామ మాజీ సర్పంచి అన్ను శ్రీరామ్మూర్తి కుమారులు రూ. 17000 వేల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు తొగటి శ్రీను మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులైన అన్ను శ్రీరామ్మూర్తి కుమారులు రామాంజనేయులు, రామకష్ణ ప్రభుత్వ పాఠశాల అభివద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండి శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కడవ రామకష్ణ, ఉప్పలపాటి గురవయ్య, మలినేని ప్రసాదు, వెంపరాల రమేష్, కొరిసపాటి శ్రీను, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

కుందేరు డ్రైనేజీ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణానికి సమీపంలోని కుందేరు పరిస్థితిని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ టార్చ్‌లైట్‌తో స్వయంగా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందేరు వాగులో పిచ్చి మెక్కలు, గుర్రపు డెక్క విపరీతంగా పెరగడంతో మురుగు నీరు పారుదలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని అన్నారు. వర్షాల కారణంగా భారీగా నీరు వాగులోకి చేరడంతో ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొంది. నీరు సరైన రీతిలో కాల్వల ద్వారా వెళ్లకపోవడం, గట్టు తెగిపోవడంతో చుట్టుపక్కల పొలాల్లోకి నీరు చేరిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీని వలన రైతులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొన్నారని అధికారులు తెలిపిన వివరాలు పరిశీలించారు. ఈ నేపథ్యంలో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిన వెంటనే వాగులో డ్రైనేజీ నిర్మాణాలు, గట్టు బలోపేతం పనులు ప్రారంభించాలని జలవనరుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని చెప్పారు. డ్రైనేజీ అడ్డంకులు తొలగించి నీటి ప్రవాహం కల్పించాలని చెప్పారు. పరిస్థితులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దారు గోపి కృష్ణ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ఉపాధ్యాయుల క్రీడా జట్లు ఎంపిక

ఎంపికైన ఉపాధ్యాయుల జట్లు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఉపాధ్యాయులకు ఆటల పోటీల నిర్వహణలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, దినేష్ కుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ ఫర్ మెన్ టీచర్స్, త్రో బాల్ ఫర్ ఉమెన్ టీచర్స్ మండల టీంలను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 13న జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఇంకొల్లు : స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయిలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శనివాఆరం ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉపాధ్యాయులు క్రికెట్, ఉపాధ్యాయినీలు త్రో బాల్ ఆట ఆడి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. పోటీలు ఎంఇఒ ఎ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్‌ఎం జి బాలకృష్ణ, అన్ని హైస్కూళ్ల పిఇటిలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ శివ కోటేశ్వరరావు తెలిపారు. నాగులపాలెం ఎస్‌ఎఫ్ఐ పాఠశాల ఆవరణలో స్కూల్ అసిస్టెంట్స్, ఎస్జీటీస్ ఉపాధ్యాయులు, ఎస్జీటీ క్యాడర్‌కు సమాన మైన పాఠశాల సిబ్బందికి క్రికెట్, త్రోబాల్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎన్నిక చేసి డివిజన్ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ2 పి వెంకటరామయ్య, హెచ్‌ఎం వసుంధర దేవి, ఎస్ఎఫ్ఎస్ ప్రిన్సిపాల్ ఫాదర్ తంబీ జోసెఫ్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో పాల్గొన్న పర్చూరు ఉపాధ్యాయులు

సాహితీ కౌముది సభ్యుల విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి నైవేద్యం, అన్నప్రసాదాల ఏర్పాటు కోసం అవసరమైన పూజా సామగ్రిని సాహితీ కౌముది సంస్థ సభ్యులు అంకిత భావంతో విరాళంగా అందచేశారు. సంస్థ సభ్యులు వారణాసి రఘురామశర్మ స్వామివారి నైవేద్య ప్రసాదం తయారి కోసం రూ.15 వేల విలువ చేసే ఇత్తడి పాత్రలు దేవస్థానానికి సమకూర్చగా చప్పిడి వీరయ్య రూ.10 వేల విలువైన కూరబక్కెట్లు, 150 స్టీల్ గ్లాసులు, జగ్గులు వాటర్ పైపులను విరాళంగా అందించారు. దేవాలయ కార్యకలాపాలకు అవసరమైన వస్తు సామాగ్రిని సింగరకొండ దేవస్థాన ఛైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, కమిటీ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, నూతి ప్రసాదు, మద్దా ఆంజనేయులు స్వీకరించి దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సాహితీకౌముది అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న సాహితీ కౌముది సభ్యులు

తాగునీటి సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్పర్సన్ కట్ట మంగ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో ఎజెండాలోని 21 అంశాలు ఎటువంటి చర్చ లేకుండానే ఏకగ్రీవంగా ఆమోదించారు. వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ ఎజెండాలోని అంశాలు చదివారు. కౌన్సిల్ సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరయ్యారు. 17వ వార్డు కౌన్సిలర్ ఎ గంగమ్మ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలోని ఐటిఐ కాలేజీ రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. బోరు, పంపులు వేసి ప్రజలకు నీటి సమస్యను తొలగించాలని కోరారు. ఛైర్పర్సన్ కట్ట మంగ జోక్యం చేసుకొని వార్డులోని సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎజెండాలోని 21 అంశాలు ఆమోదిస్తున్నట్లు వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్, డిఈఈ మధుసూదనరావు, ఎఇ జాన్ శామ్యూల్, ఆర్ఓ రత్నాంజలి పాల్గొన్నారు.

సమావేశంలో ఛైర్మన్ కట్ట మంగ


మాదిరి ప్రశ్నాపత్రం విడుదల చేస్తున్న వీరనారాయణ

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించటం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులను ప్రోత్సహించినట్లు అవుతుందని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ అన్నారు. డిసెంబర్ నెల 7న జరుగునున్న నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు మోడల్ ప్రశ్నాపత్రం, ఓఎంఆర్ షీట్‌ను ఆయన శనివారం అందజేశారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించడం ద్వారా విద్యార్థులకు నెలకు రూ.వెయ్యి చొప్పున నాలుగేళ్ల పాటు ప్రభుత్వం స్కాలర్షిప్‌గా ఇస్తుందని తెలిపారు. ఇది విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులను ఈ పరీక్షలకు తర్ఫీది ఇచ్చి మంచి ఉత్సాహాన్ని కలిగించడం ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని చెప్పారు. గత ఐదేళ్ల నుండి తమ ట్రస్టు ద్వారా విద్యార్థులకు మాదిరి ప్రశ్నా పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. మోడల్ పరీక్ష నిర్వాహి స్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పంగులూరుతో పాటు 8 మండలాల్లోని 35 పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు మోడల్ ప్రశ్న పత్రం, ఓఎంఆర్ షీట్లను అందజేస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థుల ఫీజు చెల్లిస్తున్న ప్రతినిధులు

విద్యార్థులకు ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని ఈదుపల్లికి చెందిన తుమ్మల సుబ్బారావు భార్యా వెంకట మహాలక్ష్మి ఐదు నెలలు క్రితం డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. వారి కుమార్తెలు 4వ తరగతికి చెందిన యక్షిత, 2వ తరగతికి చెందిన గగన నగరంలోని బాల యేసు ఇంగ్లీషు మీడియం హై స్కూల్లో చదువుతున్నారు. ఈ విద్యార్థినులు తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోవడంతో వారి చదువుకు తోడ్పాటుగా నెల్లూరుకు చెందిన మాస్ సంస్థ, నెల్లూరుకు చెందిన యాక్షన్ ఫర్ సోషల్ సర్వీస్ నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్ జిల్లాలో యానాదులకు సామాజిక సేవలు అందిస్తుంది. ప్రెసిడెంట్ తాళ్లూరి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ తాళ్లూరి కళ్యాణ చక్రవర్తి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ, గ్రామ సేవల విభాగం జిల్లా ఇన్ఛార్జి తుమ్మల శ్రీనివాసరావు శనివారం బాల యేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ సజీవకు రూ.35 వేల చెక్కు అందజేశారు. ఆ హై స్కూల్ బాల, బాలికలకు మాస్ సంస్థ బిస్కెట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ ఎస్తేరమ్మ

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని, ప్రజలకు తాగునీరు, మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపాలిటీ పనిచేస్తుందని ఛైర్ పర్సన్ ఎస్తేరమ్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 18 అంశాలపై సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, మేనేజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

మహిళా త్రో బాల్ పోలీలు ప్రారంభిస్తున్న దృశ్యం

మహిళా త్రోబాల్ టీం ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరులో మహిళా త్రోబాల్ టీంను శనివారం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళ ఉపాధ్యాయులు 13 మందితో టీంను ఏర్పాటు చేసినట్లు ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ కె ప్రతిమ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించగా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ప్రతిమతోపాటు కో ఆర్డినేటర్ హనుమయ్య ఈ టీంను ఎంపిక చేశారు. వీరు త్వరలో జరగబోయే చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో పాల్గొని ఆడతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగభూషణం, వీరాంజనేయులు, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ పాల్గొన్నారు.

రిటైల్ ట్రేడ్‌లో బిల్లింగ్ విధానం పరిశీలిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు రావుల జానకి రామయ్య చౌదరి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో రిటైల్, ఆటోమోటివ్ కోర్సుల్లో ఒకేషనల్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అద్దంకి పట్టణంలో ఇండస్ట్రియల్ విజిట్ శనివారం నిర్వహించారు. ఒకేషనల్ విద్య అభ్యసిస్తున్న 9, 10 తరగతుల విద్యార్థులు అద్దంకిలోని శిరిడి సాయి షాపింగ్ మాల్, శివప్రియ ఆటోమోటివ్స్ సందర్శించారు. రిటైల్ ట్రేడ్లలో విద్యార్థులు బిల్లింగ్ సిస్టం, బార్కోడ్ స్కానింగ్, వినియోగదారులతో మాట్లాడే విధానం, క్యాషియర్ విధులు, సేల్స్ గురించి అవగాహన చేసుకు న్నారు. ఆటోమోటివ్ ట్రేడ్లలో టూ వీలర్ స్పేర్ పార్ట్స్, సేల్స్, వెహికల్ రిజిస్ట్రేషన్, సర్వీస్ గురించి అర్థం చేసుకున్నారని హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా అంశాల గురించి చక్కగా వివరించిన శివప్రియ ఆటోమోటివ్స్ యజమాని బ్రహ్మయ్య, షిరిడి సాయి షాపింగ్ మాల్ యజమాని నాగసూర్య, వెంకట హనుమాన్, శివప్రసాద్, రిటైల్ ట్రైనర్ గంగా భవాని ప్రసాద్, ఆటోమోటివ్ ట్రైనర్ రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న డిప్యూటి ఎంపిడిఒ పిటివి కృష్ణ

పన్నులు త్వరగా వసూలు చేయాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

డిప్యూటీ ఎంపిడిఓ పిటివి కృష్ణ పంచాయతీ కార్యదర్శుల తో శనివారం సమావేశం నిర్వహించారు. ఇంటి పనులు త్వరగా వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మేరకు ప్రతి ఒక్కరూ 'స్వర్ణ పంచాయతీ యాప్'లో ఇంటి పన్నులు వసూలు చేయాలని చెప్పారు. ఇంటి పన్నులు, నీటి పన్ను నగదు చెల్లించు పద్ధతిలో ఎవ్వరూ చేయకూడదని, ఆన్‌లైన్ చెల్లింపులే చేయాలని ప్రజలకు సూచించారు. పంచాయతీ లింకులో చెల్లిస్తే మీ నగదుకు భద్రత ఉంటుందని చెప్పారు. పంచాయతీ అధికార ఖాతాలో జమై గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కనుక ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్సులు కె శ్రీను, రాణి, శరత్, బాబురావు, జ్యోతి, తేజ, శివ ప్రసాద్, నాగేష్, కిషోర్ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ఉత్సాహంగా వికలాంగుల ఆటల పోటీలు

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలు క్రీడా మైదానంలో శనివారం వికలాంగుల ఆటల పోటీలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వికలాంగులు వారి వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగేందుకు క్రీడలు ఉత్తమ మార్గమన్నారు. విలాంగుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ఆటల పోటీలలో పాల్గొంటున్న వికలాంగులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు ప్రభుత్వ బధిరుల పాఠశాల, వికలాంగుల వసతి గృహం, చీమకుర్తి ఎస్ఆర్కె బధిరుల ప్రత్యేక పాఠశాల, కనిగిరి ఎస్ఆర్కె ప్రత్యేక మానసిక, బధిరుల పాఠశాల, ఒంగోలు ఉమా మనోవికాస్ మానసిక, ప్రత్యేక అవసరాల పాఠశాల, మార్కాపురం స్ఫూర్తి మానసిక, ప్రత్యేక అవసరాల పాఠశాల, చైతన్య బధిరుల ప్రత్యేక పాఠశాల, సారా కవెనంట్ హోం, గుడ్ డే అంధుల ప్రత్యేక పాఠశాల, వికలాంగులు, ఉద్యోగ సంఘాలు ఉద్యోగులు, నిరుద్యోగులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడా విభాగాలలో సుమారు 500 పైగా వికలాంగులు వివిధ క్రీడ విభాగాల్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపిసి డి.అనీల్ కుమార్, వికలాంగులు, వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సువార్త, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.రాజేశ్వరి, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్ పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాతో 'పశ్చిమం' అభివృద్ధి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మాట్లాడుతున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా చేస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు మార్కాపురం జిల్లా చేయడం జరిగిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. 'చంద్రన్న మార్కాపురం జిల్లా'తో పశ్చిమ ప్రకాశంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక 20వ వార్డులో మార్కాపురం జిల్లాగా ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కందుల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేయలేని పని సిఎం చంద్రబాబు చేశారన్నారు. చంద్రబాబు, లోకేష్‌లకు ఈ ప్రాంతంపై శ్రద్ధ ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కూడా త్వరలో పూర్తవుతుందని చెప్పారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా పరిపాలన త్వరలో జరుగబోతోందన్నారు. జిల్లా రాకతో ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉండాలని కోరారు. ఈ సభలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి క్రిష్ణారావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగస్వామి, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, షేక్ మౌలాలి, జనసేన పార్టీ నాయకులు సురేష్, నరసింహ, మార్కెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్:

ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మరియు పోలీస్ అధికారులు ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెడు నడత కలిగిన వ్యక్తులకు శనివారం సాయంత్రం డీఎస్పీ కార్యాలయం వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి యొక్క యొక్క జీవనాధారం మరియు ఇతర వివరాలను పోలీస్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలకు పాల్పడినా అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు, ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబంపై కూడా ఉంటుందన్నారు. ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుంచి బయటపడాలని, దానికి సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలిసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. గొడవలు, అల్లర్లకు పాల్పడితే కనీసం లక్ష రూపాయల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. డీఎస్పీ వెంట టౌన్ ఎస్ఐలు సాంబశివయ్య, ఫిరోజ్, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ ఉన్నారు.

లేబర్ కోడ్‌లతో బానిసత్వమే

ఏఐటీయూసీ నాయకుల విమర్శ

మాట్లాడుతున్న ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

లేబర్ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాలరాసి బానిసలుగా మార్చేవిధంగా కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చిందని ఏఐటియూసీ నేతలు మండిపడ్డారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవనంలో శనివారం నిర్వహించిన ఏఐటియూసీ ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కులను పూర్తిగా దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా చట్టాలను అమలు చేస్తుందని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు వరుసగా అమలవుతున్నాయన్నారు. కోట్లాది మంది కార్మికులు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుతున్నా, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ఆదేశాల ప్రకారమే ముందుకు సాగుతున్నదని విమర్శించారు. వందల ఏళ్ల పోరాటాలతో సాధించిన సమ్మె హక్కు, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, సామాజిక భద్రత వంటి మౌలిక హక్కులను లేబర్ కోడ్లు పూర్తిగా ఖాళీ చేస్తున్నాయని మండిపడ్డారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 13 గంటల పని విధానం అమలు చేయడానికి చేసే ప్రయత్నాలు ఆమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ఏటా 400 కోట్లకు పైగా సంపద సృష్టిస్తున్నప్పటికీ, వారికి కనీస ప్రయోజనాలు కూడా లభించడం లేదని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగాలను తొలగించి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం కార్మిక వర్గాలపై దాడి అని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక సంస్థ విశాఖ ఉక్కును సొంత గనులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆక్షేపించారు. త్వరలో ఏఐటియూసీ ఆధ్వర్యంలో కార్మిక హక్కుల రక్షణకు, కనీస వేతనాల పెంపు కోసం, అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు బలపరచడానికి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి హనుమంతరావు, దాసరి మల్లికార్జున, సుభాన్ నాయుడు, పుల్లమ్మ, దాసరి సునీత, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఆన్‌లైన్ నమోదుపై ఆరా తీశారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారాలపై సమీక్షించారు. టోల్ ఫ్రీ నెంబర్, కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పనితీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేయాలని ఆయన సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రైతులకు అవసరమైన గోనె సంచులు అందించే బాధ్యత పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌పై ఉందన్నారు. రైస్ మిల్లర్ల యజమానుల బ్యాంకుల పూచీకత్తును పౌరసరఫరాల శాఖ అధికారి చూసుకోవాలన్నారు. భారీ వర్షాలు ఉన్నందున ధాన్యం పంట కోయవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పంట కోత జరిగితే తక్షణమే రైతు సేవ కేంద్రాలలో ధాన్యం సేకరణ చేయాలన్నారు. ఆయన వెంట డీఎస్ఓ జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు ఉన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయ ఉద్యోగి జాన్ మృతికి సంతాపం

ఆర్థిక సాయం అందిస్తున్న అధికారి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాన్ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న టి.జాన్ (55) శుక్రవారం గుండెపోటు తో మరణించారు. జిల్లా ఎస్పీ ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. టి.జాన్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. టి.జాన్ భౌతిక ఖాయాన్ని శనివారం గుంటూరు పట్టణంలోని బాబ్జి నగర్‌లో ఆయన గృహం వద్ద ఉంచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్ ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అత్యవసర ఆర్థిక సాయం లక్ష రూపాయల నగదును జాన్ భార్య అంజమ్మకు అందజేశారు.

పాలకేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-దర్శి : పాలను కల్తీ చేసి అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పశ్చిమ ప్రాంత ఆహార భద్రతాధికారి వడ్డే రవితేజ అన్నారు శనివారం మండలంలోని చలివేంద్ర గ్రామంలో సందు రామాంజనేయులు పాల కేంద్రంలో పాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న హెల్త్ ఫ్లస్ రిఫండ్ ఆయిల్ ప్యాకెట్లను మరియు జార్ మిక్సీలు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రాళ్లల్లో నీళ్లు పోసి శాతం పెంచుకునేందుకు ఈ ఆయిల్ మిక్సీలో వేసి జార్ పోసి గ్రైండర్ పట్టి పాలలో పోస్తే శాతం ఎక్కువ వస్తుందని ఆయన తెలిపారు. ఇవి కల్తీ పాలు అవునో కాదో శాంపిల్స్ తీసి ల్యాబ్ పంపించి ఫలితాలు వచ్చిన తర్వాత ఉన్నత అధికారులకు, జాయింట్ కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఎవరైనా కల్తీ పాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దర్శిలో కల్తీ జరుగుతుందనే సమాచారంతో ఇక్కడ పది రోజుల నుంచి నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రైతులు పండించిన ప్రతి ధాన్యం బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని చెరుకుపల్లి, నడింపల్లి, గూడవల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. చెరుకుపల్లిలో యంత్రాలతో నూర్చిడి చేసిన ధాన్యం పరిశీలించారు. నూర్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు మంత్రికి విన్నవించారు. ప్రభుత్వం నిర్దేశించిన 17 శాతం వరకు మాత్రమే తేమ శాతం అనుమతి ఉందని, స్థానిక మిల్లర్లతో మాట్లాడి రైతులు ధాన్యాన్ని అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం నూర్చిన వెంటనే ఆరబోసే విధానంలో వర్షాలు వచ్చినప్పుడు పట్టలు కప్పినప్పటికీ ఉపయోగముండదని నూర్చిన వెంటనే కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. నడింపల్లి, గూడవల్లి రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించి నూక, గింజ శాతం పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం

ఆరబోసిన దాన్యం పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

అందజేసిన టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ప్రతి వరి గింజ బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో నూతన చరిత్ర సృష్టిస్తున్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నామని తెలిపారు. ఈపాటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు రూ.2300 కోట్లు రైతుల ఖాతాకు జమైనట్లుగా తెలిపారు.

జిల్లాలో 2లక్షల ఎంటిల ధాన్యం కొనుగోలు

జిల్లా పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, సాంకేతికంగా చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ అన్నింటినీ పరిష్కరిస్తూ రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 3లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా 2 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి వరకు లేదా మార్చి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జెసి భావన, డిఎస్‌ఓ భాష, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, ఆర్డిఓ ఎన్ రామలక్ష్మి, భాస్కరరావు, ఎంఆర్‌కె మూర్తి, తాత ఏడుకొండలు, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎఒ ఎండి ఫారుక్, ఎడిఎ లక్ష్మి పాల్గొన్నారు.

కార్యదర్శి బాలకృష్ణను సన్మానిస్తున్న ఎంపిడిఒ శేషమాంబ

బాలకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని ఇంటూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బాలకృష్ణ మూర్తికి ప్రభుత్వం జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు. నియామక పత్రాన్ని ఎంపిడిఒ మారుతి శేషమాంబ చేతుల మీదగా అందజేశారు. డిప్యూటీ ఎంపిడిఒ జొన్నలగడ్డ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులకు రోటరీ క్లబ్ సభ్యులు పండ్లు, రొట్టెలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రిలో సేవలు అందిస్తున్న సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె సౌమ్యశ్రీ దేవి, హెడ్ నర్స్ ఎఎంజి సుందరి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, దూలిపల్లి సత్య నారాయణ, కొల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్ బాబు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

తుఫాన్ హెచ్చరికలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎఒ ఎ మహేష్ బాబు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను హెచ్చరిక ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండి వరి కోతలు వాయిదా వేసుకోవాలని అన్నారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని భద్రపర్చుకోవాలని అన్నారు. మండలంలో 70 టార్పలిన్ పట్టాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్‌ఎస్‌కెల ద్వారా రైతులు ధాన్యం అమ్ముకోవాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులుటే 1967, 7702806804 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని అన్నారు.

నేడు సీతారామ కళ్యాణోత్సవం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక మిట్టపాలెంలో రామ మందిరం నిర్మాణం చేసి 50ఏళ్లు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రజతోత్సవం నిర్వహిస్తున్నారు. శనివారం సుందరంగా విద్యుత్ అలంకరణ చేశారు. నేడు కళ్యాణం ఉత్సవం ఆదివారం నిర్వహిస్తున్నారు. అనంతరం భారీగా అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం


కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరులో 'రైతన్న మీకోసం' అన్నదాత సుఖీభవలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, ప్రతి రైతు కుటుంబానికి పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఆర్థిక భద్రత, నేరుగా వ్యయం తగ్గింపుకు తోడ్పాటు, పంట ఆధారితంగా ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని అన్నారు. ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తూ 'అన్నదాత సుఖీభవం' లక్ష్యాన్ని సాధించే దిశగా పథకం వేగంగా అమలవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ పత్తిపాటి పూర్ణ కుమారి, టిడిపి మండల అధ్యక్షులు వాకా శేషుబాబు, కబ్ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, సర్పంచి రవి, ఎఒ బ్రహ్మారెడ్డి, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ముండ్లమూరు : రైతుల కోసం రూపొందించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో బాగంగా మండలంలోని శింగన్నపాలెంలో రైతులతో కలిసి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, సృజనాత్మక సంస్కృతి సమితి చైర్‌పర్సన్ పోడపాటి తెజేశ్విని, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మాట్లాడారు. అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా 'పంచసూత్రాలు' అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీ ప్రకారం ఈ ఏడాదిన్నరలోనే రూ.7వేల చొప్పున రెండుసార్లు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశామని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని చూచించారు. బహుళ పంటల సాగు వైపు మారితే అదనపు ఆదాయం, జీవ వైవిధ్యం పెరుగుతుందని అన్నరు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కూరపాటి శ్రీను, ఎడి బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

ఎఎంఆర్ చెక్ పోస్ట్‌పై దాడి... బాక్సులు ధ్వంసం

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని వైదన నాలుగు రోడ్ల కూడలిలోని ఎఎంఆర్ చెక్‌పోస్ట్ బాక్సులు, సిసి కెమేరాలను గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానులు ధ్వంసం చేశారు. వేమవరం 4రోడ్ల కూడలిలోని ఒక బాక్స్, వికె గ్రానైట్ వద్ద మరొక బాక్సును, వేమవరం గ్రానైట్ ఫ్యాక్టరీల అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య ఆధ్వర్యంలో దాడి చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొదట ఎఎంఆర్ సంస్థకు సీనరేజ్ వసూ లు బాధ్యతను అప్పగించారు. ఆ క్రమంలో భాగంగా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా ఆ సంస్థకే ఈ బాధ్యతను అప్ప గించగా గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు మొదటి నుండి వ్యతిరేకిస్తున్నారు. పోలి షింగ్ యూనిట్ల పరిస్థితి

చెక్‌పోస్టు బాక్సులను ధ్వరం చేస్తున్న దృశ్యం

పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా తయారైంది. పలు దఫాలు మంత్రి గొట్టి పాటి రవికుమార్ దృష్టికి ఎఎంఆర్ సీనరేజ్ వసూలు విషయం హేతుబద్ధంగా ఉందని గ్రానైట్ ప్రతినిధులు వివరించారు. పలుమార్లు ఎఎంఆర్ సంస్థతో చర్చలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గ్రానైట్, ఇతర మైనింగ్ వసూ లు చేసే హక్కును ఎఎంఆర్ సంస్థ సొంతం చేసుకొని రెండేళ్లకాల పరిమితిలో ప్రభుత్వానికి రూ.1128 కోట్లు చెల్లించే విధంగా ఈ సమస్త ఒప్పందం చేసుకుంది. అందులో భాగంగా బల్లికురవ, మార్టూరు, అద్దంకి ప్రాంతాల్లో 54 చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. మార్టూరు, బల్లికురవ, ధర్మవరం, రాజుపాలెం తదితర ప్రాంతాల్లో గతంలోనే బాక్సులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం కలగజేసుకుని ఎఎంఆర్ సమస్థకు, గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులకు సమస్య పరిష్కారం దిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దాడి విషయంపై ఎఎంఆర్ ప్రతినిధులు బల్లికురవ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గ్రానైట్ పరిశ్రమల యజమానులు, కార్మికులు, ఎఎంఆర్ సంస్థ సిబ్బంది ప్రభుత్వ నిబంధనలు పాటించి సంయమనం పాటించాలని, హద్దులు అతిక్రమించి ఘర్షణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి రామాంజనేయులు హెచ్చరించారు. బల్లికురవ మండలం వేమవరంలో ఎఎంఆర్ సంస్థ అరాచకాలపై కడుపు మండిన గ్రానైట్ కార్మికులు పరిశ్రమల యజమానులు నిర్వహించిన ధర్నా ఉద్రిక్తతకు దారి తీసింది. ఎఎంఆర్ సంస్థ అరాచకాలు భరించలేని కార్మికులు సంస్థకు చెందిన కంటైనర్ ధ్వంసం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న డిఎస్పి మార్టూరు పోలీసు స్టేషన్లో గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఎఎంఆర్ సంస్థ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎఎంఆర్ సంస్థ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హెచ్చరించారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మార్టూరు సిఐ మాదినేని శేషగిరిరావు, బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు ఎస్ఐలు నాగరాజు, పట్టాభి రామయ్య, షేక్ సైదా పాల్గొన్నారు.

ఇంటి నుంచి పారిపోయిన బాలిక

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

తల్లి మందలించిందని ఇంటి నుంచి పారిపోయిన బాలికను నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆచూకీ కనిపెట్టారు. బల్లికురవ మండలం నక్కబొక్కలపాడుకు చెందిన బాలిక తల్లి మందలించడంతో మనస్థాపం చెంది బ్యాగులో బట్టలు సర్దుకుని మార్టూరు చేరుకుంది. బస్సు ఎక్కేందుకు నాగరాజుపల్లి సెంటర్లో ఉండగా గమనించిన సిఐ శేషగిరిరావు అమ్మాయిని విచారించారు. విషయం రాబట్టి బాలిక తల్లి, దండ్రులకు సమాచారం ఇచ్చారు. పిల్లల ప్రవర్తన పట్ల అమ్రత్తంగా ఉండాలని సూచించారు. పోలీసుల సమాచారంతో మార్టూరు చేరుకున్న బాలిక తల్లి బిడ్డను తీసుకుని, సకాలంలో పోలీసులు స్పందించిన తీరుపై ధన్యవాదాలు తెలిపారు.

మహిళా సర్పంచిపై లైంగిక వేధింపులు

ప్రజాశక్తి - అమృతలూరు

మహిళా సర్పంచ్ అని చూడకుండా ఆమెపై కార్యదర్శి లైంగిక వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నప్పటికీ అధికారులు పట్టించు కోకపోవడం పట్ల ప్రజల విస్మయ వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మూల్పూరు సర్పంచ్ మూల్పూరు జయశ్రీని ఆ పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు ఏ బిల్లులు పెట్టాలన్న తనకు లొంగిపోయి తను కోరిన విధంగా తనకు సహకరించాలని మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. ఈ విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి, ఎస్పీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. గ్రామంలో వైసిపి పాలనలో నిర్మించిన సచివాలయ భవనం ఉండగా గతంలో ఉన్న పాత పంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శి కార్యకలాపాలు నిర్వహిస్తూ తనతో అవసరమైన సంతకాల కోసం ఈ పాత పంచాయతీ కార్యాలయానికి పిలిపించి తనను లైంగికంగా వేధించేవాడని వాపోయారు. సచివాలయ సిబ్బంది మొత్తం సచివాలయ భవనంలో ఉండగా పాత పంచాయతీ కార్యాలయంలోనే ఉన్న అటెండర్లను సచివాలయానికి పంపించి ఏ ఒక్కరు లేకుండా చూసి అతను అసాంఘిక పనులకు పాల్పడుతూ ఉండేవాడని తెలిపారు. ఇక్కడున్న రికార్డులను సచివాలయానికి తరలించి అక్కడే విధులు నిర్వహించాలని పదేపదే చెప్పినప్పటికీ వినిపించుకోకుండా తన సొంత అవసరాలకు ఈ పాత భవనంలోనే ఉండి తన వ్యక్తిగత కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండేవాడని ఆమె వ్యాఖ్యానించారు. దినివలన గ్రామంలో పాలన పూర్తిగా కుంటుపడిందని తెలిపారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు సహకరించే వాడే కాదని,

మూల్పూరు పంచాయతీ కార్యాలయం

పనులు కొరకు తీర్మానాలు రాయకుండా కాలయాపన చేసేవాడని ఆరోపించారు. దళిత మహిళా సర్పంచిగా తనకు జరుగుతున్న లైంగిక వేధింపుల గురించి మండల, జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్యదర్శి వ్యవహార శైలి తీవ్ర అభ్యంతరంగా ఉందన్నారు.

డిపిఒ, ఎమ్మెల్యే అండగా ఉన్నారు

తాను కార్యదర్శిగా ఎలాంటి పనులు చేసేది లేదని, పనులు చేయకపోయినా తనను ఎవరికి అడిగే హక్కు లేదని, తనకు జిల్లా పంచాయతీ అధికారి, స్థానిక శాసన సభ్యులు అండగా ఉన్నారని సాంబశివరావు నిరంతరం వ్యాఖ్యానిస్తూ, కార్యకలాపాలకు దూరంగా ఉండేవాడని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. కార్యదర్శిపై ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదును పరిశీలించాలని చుండూరు సిఐకి ఉన్నతాధికారులు ఆదేశించారు. కానీ ఈ ఫిర్యాదు చేత పట్టుకుని సాంబశివరావు ఉంటున్న పాత పంచాయతీకి వచ్చి సర్పంచ్‌కి సమాచారం అందించి జరిగిన విషయాన్ని పరిశీలించాల్సి ఉండగా సిఐ అందుకు భిన్నంగా నూతన సచివాలయానికి వెళ్లి సచివాలయ సిబ్బందిని అడిగి వెళ్లిపోవటం పట్ల సర్పంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పంచాయతీ భవనంలో ఎవ్వరూ లేనప్పుడు వారికి ఏ విధంగా జరిగిన విషయం తెలుస్తుందని సర్పంచిగా, ఫిర్యాదు దారునిగా తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నిస్తే సిఐ ఏకపక్ష నిర్ణయాలతో ఉన్నత అధికారులకు విచారణ పత్రాన్ని పంపించడం వెనుక కార్యదర్శితో సిఐకి లావాదేవీలు కుదిరాయని ఆమె ఆరోపించారు. మహిళా సర్పంచిగా కార్యదర్శి ద్వారా తనకు జరుగుతున్న లైంగిక వేధింపులు, మానసిక క్షోభకు అధికారులు సైతం కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధికి కార్యదర్శి సహకరించడం లేదు

గ్రామ పంచాయతీలో సర్పంచుల పదవీ కాలం మరికొన్ని నెలల్లో పూర్తికానున్న దృష్ట్యా పంచాయతీలో ఉన్న నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యదర్శి తోడ్పాటు లేకుండా పోయిందని సర్పంచి ఆరోపించారు. ఈ కార్యదర్శిని తక్షణమే మార్చి గ్రామ అభివృద్ధికి మరో కార్యదర్శిని నియమించి సాంబశివరావుపై చర్యలు చేపట్టాలని సర్పంచి కోరారు. ఈపాటికే గతంలో నంబూరు కార్యదర్శిగా పనిచేసిన సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన సాంబశివరావు కొన్ని నెలలపాటు సస్పెండ్‌కు గురై మరల విధుల్లో చేరారు. తాను ఎమ్మెల్యేకి అనుచరుడునని, పంచాయతీ ఉన్నతాధికారి సైతం తనకు అండగా ఉన్నాడనే ధృక్పథంతో పాలనకు అడ్డ తగులుతున్నారని, జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ విషయంపై ఎంపిడిఒ మారంది శేషమాంబ మాట్లాడుతూ కార్యదర్శిపై సర్పంచి చేస్తున్న వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. తక్షణమే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాంబశివరావుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక హనుమాన్ పేటలో నివాసం ఉంటున్న కంచర్ల ఫణిభూషణ్ భార్య కంచర్ల సదాలక్ష్మి కిడ్నీ వ్యాధికి గురై రూ.30 లక్షలకు పైగా వైద్య ఖర్చులు వెచ్చించి వైద్యం పొందారు. ఆమెకైన వైద్య ఖర్చులు స్థానిక టిడిపి నాయకుల ద్వారా ఎమ్మెల్యే ఆనందబాబు సిఫార్సుతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. సిఎంఆర్ఎఫ్ నుండి రూ.10లక్షలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కును శాసన సభ్యులు నక్క ఆనందబాబు చేతుల మీదగా శనివారం అందజేశారు. పని భూషణ్ తన ఇళ్లు అమ్ముకొని భార్య వైద్యంకు ఖర్చు చేశారు. ఎలాంటి నీడ లేకుండా ఒంటరైన దృష్ట్యా కుటుంబానికి ప్రభుత్వం ద్వారా 3సెంట్ల నివేశన స్థలం కూడా కేటాయించాలని తహశీల్దారు మేక శ్రీనివాసులుకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ పూర్ణ కుమారి, నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి అధ్యక్షులు వాకా శేషబాబు, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షులు వైకరణ శ్రీనివాసరావు, నూతక్కి దినకర బాబు, వేములపల్లి జగన్నాధరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుందర్రావు, అనగాని ఏడుకొండలు ఉన్నారు.

ఇంకొల్లులో ప్రచారం చేస్తున్న దృశ్యం

పొగాకు సాగు చేయొద్దని ప్రచారం

ప్రజాశక్తి - ఇంకొల్లు

నల్ల, తెల్ల బర్లీ పొగాకు సాగు చేయొద్దంటూ మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇంకొల్లులో మైకు ద్వారా శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం పొగాకు క్రాప్ హాలిడే ప్రకటించిందని, ఎవరైనా రైతులు పొగాకు సాగు చేపట్టితే నాటిన పొలాలు దున్నివేస్తామని తెలిపారు. ఎఒ మేరెమ్మ, పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇంకొల్లులో మైకు ప్రచారం చేశారు. వ్యవసాయ శాఖ, కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కంపెనీల వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా రైతులు పొగాకు సాగు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పొగాకు కంపెనీ బాండ్ తప్పనిసరిగా రాసి ఇచ్చిన తరవాత బాండ్ చూపించి మాత్రమే పొగాకు సాగు చేసుకోవాలని అన్నారు. అలా కాకుండా కంపెనీ బాండ్ ఇస్తామంద మాటల్లో చెబితే కుదరదని తెలిపారు. పర్చూరు మండలంలో అక్రమంగా పొగాకు ఒక రైతు నాటితే వ్యవసాయ అధికారులు దున్నివేసినట్లు తెలిపారు. అది గమనించి రైతులు పొగాకు సాగు మానుకోవాలని అన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

ఆర్ఎస్‌కె ద్వారా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - నిజాంపట్నం

రైతులను రారాజులను చేయడమే ప్రభుత్వం ఉద్దేశమని జడ్పిటిసి నర్రా సుబ్బయ్య అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పట్టణంలో శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ పథకాలు రైతులు వినియోగించుకోని కోరారు. లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో సహకార సంఘాలను నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎఒ చుక్కా విజయరాజు మాట్లాడుతూ రైతులు ధాన్యం అమ్ముకునే సందర్భంలో దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకుంటే గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమవుతుందని చెప్పారు. మండలంలో నిజాంపట్నం, భావోజీ పాలెం, అముదలపల్లి, పల్లపట్ల, కూచినపూడి, ప్రజ్జం, అడవులదివి రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు అమ్ముకో వాలని సూచించారు. ఈపాటికే 50 ట్రక్కులు రవాణకు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద టర్పాలిన్ పట్టాలు, గోనె సంచులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. సాధారణ రకం 17శాతం తేమ ఉన్నధాన్యం 100 కేజీలకు రూ.2,369, 75 కేజీలు రూ.1,777, ఎ గ్రేడు రకం దాన్యం 100 కేజీలు రూ.2389, 77 కేజీలు రూ.1,782 మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. గోనె సంచులు, లేబర్, రవాణాచార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు.

రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - పంగులూరు

'రైతన్న మీకోసం' సర్వే శనివారంతో ముగిసిందని ఎంపిడిఒ డి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన 'ప్రజాశక్తి'తో శనివారం మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలో 7,267 రైతు కుటుంబాలను కలిశామని చెప్పారు. రైతులకు డిసెంబర్ 3న ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 24న ప్రారంభమైన రైతన్న మీకోసంలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని చెప్పినట్లు తెలిపారు. 80శాతం రాయితీతో డ్రోన్లు ఇస్తున్నామని, ఈ డ్రోన్ల వలన కూలీల ఖర్చు తగ్గుతుందని చెప్పారు. వర్షాలు కురిసి, వాతావరణ పరిస్థితులు అనుకూలించినప్పుడు డ్రోన్లను ఉపయోగించుకోవచ్చని అన్నారు. శనగ కోతకు మిషన్లు ఉపయోగిస్తే రైతుకు ఎకరాకు రూ.5 వేలు ఖర్చు తగ్గుతుందని చెప్పారు. డ్రిప్ స్ప్రింక్లర్లను పెద్ద రైతులకు 50 శాతం రాయితీతో, చిన్నా, సన్న కారు రైతులకు

రైతులతో సర్వే నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

90శాతం రాయితీతో, ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పారు. రైతులు గ్రూపులుగా ఏర్పడితే చిన్న చిన్న పరిశ్రమల స్థాపనకు రైతులకు ప్రభుత్వం రుణ సహాయం అందిస్తుందని చెప్పారు. దీని ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడంతో పాటు వినియోగదారులకు తక్కువ ధరకు అవకాశం ఉందని చెప్పారు. రైతులు పకృతి వ్యవసాయాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులు వాడాలని చెప్పారు. పంటలు వేయాలని అన్నారు.

పంచాయతీ స్థలదాతకు ఇచ్చే గౌరవం ఇదేనా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మానవతా దృక్పథంతో ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని కొందరు దాతలు ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు సొంత స్థలాలు దానం చేస్తుంటారు. రూ.లక్షల విలువ చేసే స్థలాలు దానం చేసిన దాతలకు భవిష్యత్తు తరాలకు సైతం గుర్తుండిపోయే విధంగా వారికి గౌరవం కల్పిస్తూ విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటారు. అదే రీతిలో స్థానిక కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు స్థలదాత తంగిరాల లక్ష్మీ కాంతారావు ప్రస్తుత ధర ప్రకారం రూ.కోట్ల విలువచేసే 20 సెంట్లకుపైగా స్థలాన్ని అప్పట్లో దానం చేశారు. దీనితో పాటు ఇదే స్థలాన్ని ఆనుకొని వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మరో ఐదు గంటలకుపైగా స్థలాన్ని పంచాయతీకి ఉచితంగా అప్పగించారు. దీంతో ఆనాడు పంచాయతీ అధికారులు కూరగాయల మార్కెట్ నిర్మాణానికి,

చెట్ల మధ్య స్థలదాత విగ్రహం

షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చి కూడా నిర్మించే క్రమంలో స్థలదాత తంగిరాల లక్ష్మీ కాంతారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాను రాను ఆ విగ్రహ ప్రాంతంలో కూరగాయల వ్యర్ధాలు వేయటమే కాక విగ్రహం చుట్టూ పిచ్చి చెట్లు మొలిచి విగ్రహం కనిపించని దుస్థితికి చేరింది. దీని పరిరక్షణ బాధ్యత చూడాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో విగ్రహం ప్రజలకు కనిపించకుండా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. దీంతోపాటు దుకాణదారులు వ్యర్థాలు విగ్రహ ప్రాంతంలో వేయడంతో అటువైపు చూసే నాధుడే లేక విగ్రహం అక్కడ ఉన్నట్లు తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు దృష్టి సారించి స్థలదాత విగ్రహాన్ని పరిరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టి ఆ ప్రాంతంలో వ్యర్ధాలు వేయకుండా చూడాలని ప్రజలు కోరుచున్నారు.

టైర్ల దుకాణం దగ్ధం

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టైర్ల దుకాణం దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి మండలంలోని ముప్పవరంలో జరిగింది. గ్రామానికి చెందిన ఎర్రశెట్టి వీరాంజనేయులు జాతీయ రహదారి పక్కన గత కొన్నేళ్లుగా టైర్ల దుకాణం నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి అనుకోని రీతిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణం తగలబడింది. అందులోని టైర్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఘటనలో రూ.1.50లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న అద్దంకి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు.

దగ్ధమవుతున్న దుకాణం

ఎమ్మెల్యే కె.హరీష్ రావు నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ కృష్ణచైతన్య

డాక్టర్ కృష్ణచైతన్యకు ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అవార్డు

అభినందించిన పలువురు వైద్యులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అవార్డు ఒంగోలుకు చెందిన చైతన్య కార్డియాక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బిఎంవి కృష్ణ చైతన్యకు లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ ఉభయరాష్ట్రాలకు సంబంధించి 6వ ఎడిషన్ టైమ్ ఎక్సలెన్స్ అవార్డు-2025 కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ అవార్డును డాక్టర్ బిఎంవి కృష్ణ చైతన్యకు తెలంగాణ ఎమ్మెల్యే కె.హరీష్ రావు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌విరమణ, ప్రముఖ డైరెక్టర్ అనుపమ కేర్ పాల్గొన్నారు. డాక్టర్ కృష్ణచైతన్య ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అవార్డు సాధించటం పట్ల ఒంగోలుకు చెందిన పలువురు డాక్టర్లు అభినందనలు తెలియజేశారు.

నేడు కళామిత్రమండలి అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

కళా, సాహిత్య రంగాలకు విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతుల్ని సన్మానించేందుకు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం ఉదయం ఒంగోలు ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కళామిత్రమండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, అవార్డ్స్ కమిటీ ఛైర్‌పర్సన్ తేళ్ల అరుణ ప్రకటించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభలో ప్రముఖ సామాజికవేత్త, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ స్మారక ఉపన్యాసం ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నూనె వెంకాయమ్మ వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారం ఆయనకు ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, అవనిగడ్డ శాసనసభ్యులు, సాహిత్యాభిమాని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు అందరూ పాల్గొని సభ విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు..

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 (ఫేజ్-2)లో భాగంగా ఒంగోలు ప్రభుత్వ బాలుర ఐటీఐ, స్కిల్ హబ్ సెంటర్' లో మూడు నెలలపాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందిస్తున్నట్లు ఐటీఐ కన్వీనర్/ప్రిన్సిపాల్ సిహెచ్ ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. ఆ మేరకు శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వనరులు, పరిశ్రమల అవసరాలను పరిగణలోకి తీసుకుంటూ యువతలో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సుల్లో నైపుణ్యాలు కల్పించి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంతో పాటు, స్థానికంగా మరియు ఇతర రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ సోషల్ మీడియా అనలిస్ట్ మూడు నెలల కోర్సు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. దీనికి 10వ తరగతి ఉత్తీర్ణత లేదా అంతకన్నా పై కోర్సులు చదివి 15 నుంచి 45 సంవత్సరాల వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తిగల యువత డిసెంబర్ 4, 2025 లోపు ఒంగోలు ప్రభుత్వ బాలుర ఐటీఐలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఇ.విద్యా సాగర్‌ను 7989244381 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

ఘనంగా లీప్ క్రీడోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

లీప్ క్రీడోత్సవాలను ప్రారంభించిన విద్యాశాఖ అధికారులు

ఉపాధ్యాయులకు నిర్దేశించిన లీప్ (లెర్నింగ్ ఎన్‌హాన్స్మెంట్ అండ్ ప్రోగ్రెస్) టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమయింది. శనివారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.అనిల్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి టి.కిషోర్‌బాబు హాజరయ్యారు. ఉదయం పురుషుల విభాగంలో క్రికెట్ రెండు మ్యాచ్‌లు, సాయంత్రం మరో రెండు మ్యాచ్‌లు నిర్వహించగా, మహిళా విభాగంలో త్రోబాల్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 200 మంది ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ టోర్నమెంటులో గెలిచిన జట్లను డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని ఒంగోలు ఎంఈవో కిషోర్ బాబు తెలిపారు. క్రీడలు విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో శారీరక చైతన్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

నీటి పన్ను బకాయిలు వసూలు చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

నగరంలో పెండింగ్ ఉన్న నీటి పన్ను బకాయిలను డిసెంబర్ నెలాఖరులోపు 100 శాతం వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. శనివారం నాడు వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు, ఫిట్టర్లు, ట్యాప్ ఇన్స్పెక్టర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీర్లతో పన్నుల వసూలు, అక్రమ కుళాయిల క్రమబద్ధీకరణ గురించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నీటి కొళాయిల పన్ను బకాయిలు పెద్ద మొత్త లో పెండింగ్ వున్నాయన్నారు. ఈ పన్నులను 2025 డిసెంబర్ 31 నాటికి 100 శాతం వసూలు చేయాలన్నారు. బకాయి ఎక్కువగా ఎక్కువగా ఉన్న వారి కుళాయి కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద మంజూరైన నీటి కుళాయి కనెక్షన్లకు చెల్లించవలసిన డొనేషన్ మరియు ఇతర చార్జీల మొత్తానికి ఆయా గృహ యజమానులకు నోటీసులు జారీ చేసి ఆ మొత్తాన్ని వారి నుంచి వసూలు వసూలు చేయాలని సూచించారు. నగరంలో వున్న అక్రమ కొళాయిలు వెంటనే గుర్తించి వారి నుంచి నిర్ణీత మొత్తాలను వసూలు చేసి, వాటిని క్రమబద్ధీకరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్లు, సచివాలయాల ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

తుఫానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దిత్వా తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని కలెక్టర్ చెప్పారు. బోట్లను సముద్రంలోకి అనుమతించేది లేదన్నారు. ఆ మేరకు మత్స్యశాఖ అధికారులు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను తీరం దాటే వరకు ఆయా శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి కేటాయించిన విధులు బాధ్యతతో చేపట్టాలన్నారు. వర్షం అధికమైతే పంట కాల్వలు గండు పడే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలలో ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఇప్పటికే చెరువులు, కాల్వ కట్టలు తెగిన ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చాలన్నారు. నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల సంరక్షణను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన నివేదిక ఇవ్వాలన్నారు. అధికారులు ఫోన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సుబ్బరామరెడ్డి వర్ధంతి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్



ఏర్పాట్లు పరిశీలిస్తున్న బెజవాడ సురేష్ రెడ్డి, నాగారెడ్డి తదితరులు

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బారామరెడ్డి గారి 30వ వర్ధంతి ఏర్పాట్లను మాగుంట అభిమానులు శనివారం పరిశీలించారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే వర్ధంతి కార్యక్రమం జరిగే వేదిక, వంట శాలలు, ఆహార శాలలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో నాగారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, బెజవాడ సురేష్ రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యామ్, ప్రసాద్, బెల్లం సత్యనారాయణ కుప్పా రంగ నాయకులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, పాలపర్తి శీనా రెడ్డి, అయినా బత్తిన కృష్ణారావు, చుండి శ్యామ్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త జిల్లా సాకారం

అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరకు మార్కాపురం జిల్లాకు అడుగుపడింది. కొత్త జిల్లా కలలసాకారం అయినట్లే. పాలకుల నిర్ణయం జరిగిపోయింది. అధికారిక తంతు జరుగుతోంది. కొత్త ఏడాది నుంచీ పశ్చిమప్రాంతం వేదిక ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో పాలన మొదలు కానుంది.మరోవైపు ప్రకాశం జిల్లా కూడా రూపురేఖలు మరోసారి మారిపోయాయి. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు విలీనంతో ఉన్నంతలో బలమైన జిల్లాగానే రూపాంతరం చెందనుంది. మార్కాపురం జిల్లాకోసం ఎన్నికలకు ముందు పెద్ద ఉద్యమమే నడిచింది. ఆ ప్రాంత ప్రజల మనోభావాలను గుర్తించిన అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం మార్కాపురం జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చింది.

అధినేత చంద్రబాబు స్పష్టంగా హామీ ఇచ్చారు. దీనికోసం అధికారం వచ్చినప్పటి నుంచీ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. జిల్లాకువచ్చినపుడల్లా ఆయన కూడా మార్కాపురం జిల్లా చేస్తామని గుర్తు చేశారు. దీనిపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చకచకాపావులు కదిపింది. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలకు అనుగుణంగా కొత్త జిల్లాల ప్రతిపాదనలు చేసి సిఎం చంద్రబాబు ముందుంచింది. ఆయన ఆమోదించారు. దీంతో మార్కాపురం జిల్లా నాలుగు నియోజకవర్గాలతో ఏర్పాటైంది. వీటిపై నెలరోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇక కొత్త జిల్లాపై పాలకపక్షం సంబరాల్లో ఉంది. వైసిపి నేతలు తర్జనభర్జనపడుతున్నారు. మార్పులు చేర్పులతో కొత్త జిల్లా ఏర్పాటైంది. దర్శి నియోజకవర్గాన్ని మినహాయించారు. ఈ నియోజకవర్గాన్ని విడదీయడం రాజకీయవ్యూహంగా వైసిపి ఆరోపిస్తోంది. అయితే ఈ నియోజకవర్గంలో ఒక మండలం మినహా మిగతా అన్ని మండలాల ప్రజానీకం పార్టీలు ప్రకాశం జిల్లాలోనే ఉండాలని బలంగా కోరుకున్నాయి. ఇందుకోసం నేతలపైనా వత్తిళ్ల చేసిన సంగతి తెలిసిందే. దర్శి కూడా మార్కాపురంలో ఉంటే బాగుండేదనే అభిప్రాయం ఆ జిల్లా నేతల్లో ఉంది. దర్శి నియోజకవర్గం ప్రజానీకంలో మాత్రం లేదు. ప్రకాశంలోనే ఉండాలన్నదే స్పష్టమైన అభిప్రాయం. అందుకు అనుగణంగానే మంత్రివర్గ ఉపసంఘం చేసిన ప్రతిపాదనను సిఎం ఆమోదించారు. ఇక నిర్ణయాలు దాదాపుగా జరిగిపోయాయి. వెనుకబడిన నియోజకవర్గాలతో ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. వెలుగొండ ప్రాజెక్టును తక్షణం పూర్తిచేయాలి. దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రంతోపాటు ఎయిర్‌పోర్టును ఆధునికీకరించాల్సి ఉంది. కనిగిరి ప్రాంతంలో తలపెట్టిన పారిశ్రామికవాడలను వేగవంతం చేయాలి. పరిశ్రమలు కల్పనకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. రహదారులు కూడా ప్రకాశంలో కన్నా పశ్చిమ ప్రాంతంలోనే విస్తరించారు. దాదాపుగా అన్ని రహదారులను హైవేలుగా అభివృద్ధి చేశారు. అయితే సాగునీరు, తాగునీరు, ఉపాధి కల్పన దిశగా చర్యలు చేపట్టాలి. జిల్లా ఏర్పాటవుతున్నందున పాలనావ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఏదేమైనా కొత్త జిల్లా కలలసాకారం అయింది.

--లేబర్‌కోడ్స్ రద్దుకోసం పెద్దఎత్తున ఆందోళన జరిగింది. ఉద్యోగకార్మికులు, రైతుసంఘాల నేతలూ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈనెల26 దేశ వ్యాప్తంగా జరిగిన ఆందోళనలో భాగంగా జిల్లాలోనూ ఆందోళనలు జరిగాయి. ప్రకాశంభవనం వద్ద అన్ని ఉద్యోగ కార్మిక సంఘాలు, రైతుసంఘాలు సంయుక్తంగా ఆందోళన చేపట్టాయి. కేంద్రంతెచ్చిన లేబర్‌కోడ్స్ అమలును తక్షణం నిలిపేయాలని కేంద్ర కార్మికసంఘాలు డిమాండు చేశాయి.పలుచోట్ల ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు చేపట్టారు. లేబర్‌కోడ్స్‌ను పెద్దఎత్తున వ్యతిరేకించారు. కేంద్రం వెనుక్కుతగ్గే వరకూ పోరాటం ఆగదని కేంద్ర కార్మికసంఘాలు హెచ్చరించాయి. రైతుసంఘాలు, ప్రజాసంఘాలూ మద్దతుగా నిలిచాయి.

--పాలనలో వేగం తగ్గుతుందనే భావన వినిపిస్తోంది. సంక్షేమం తప్ప అభివృద్ధి ఎజండా వేగంగా లేదనే ప్రచారం పెరుగుతోంది. దీన్ని అధిగమించేయత్నం చేస్తున్నారు. నిధుల కొరత వెంటాడుతోంది. ఏ పనులు చేయాలన్నా నిధుల్లేక అభివృద్ధిలో వేగం లేదు. తుఫానుకు నష్టపోయిన రోడ్లుకు మరమ్మతులు కూడా చేపట్టలేదు. రైతులకు పరిహారాలు రాలేదు. మంత్రులు నియోజకవర్గాల్లో ఏదో అధికారిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని పర్యటిస్తున్నారు. నియోజకవర్గాలకు అందుబాటులో ఉండేయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు కూడా పర్యటనల్లో వేగం పెంచారు. మరోవైపు వైసిపి కూడా కోటిసంతకాలు పేరుతో పార్టీ కార్యక్రమం కొనసాగిస్తోంది. వైద్యకళాశాలల ప్రవేటీకరణపై ఆందోళనలు కొనసాగిస్తోంది.

--వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుంది. ఈఏడాది వర్షాభావంతో ఖరీఫ్ చేజారింది. ఇపుడు తుఫానులకు రబీ ముందుకు సాగడంలేదు. మరోవైపు పొగాకు వేలం కొనసాగుతోంది. ఈఏడాది సాగుపైనా సందిగం నెలకొంది. పొగనారు మూట రూ.7వేలకు చేరింది. మరోవైపు శనగలు కోల్ట్ స్టోరేజీల్లో పేరుకుపోయాయి. ఇపుడు రబీలో ఈరెండు కీలకమైన వాణిజ్య పంటలు. వీటిపైనే రైతులు అయోమయంలో ఉన్నారు. సాగుచేయాలా? వద్దా అనే పరిస్తితికి చేరారు. ఏ పంటకూ గిట్టుబాటు ధరలేదు. ఏ పంట వేయాలో ఏ పంట వేయకూడదో స్పష్టత లేదు. రైతులకు గిట్టుబాటు ధరలుకల్పించే విషయంలో వైఫల్యం కొనసాగుతోంది. మరోవైపు దిగుమతులు శనగ రైతులను ముంచుతున్నాయి. జిల్లాలో ఇపుడు ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ రంగసంస్థలు మార్కెట్‌లో ప్రత్యక్షంగా బాగస్వామ్యమైతే తప్ప రైతులకు మేలు జరగదు.